

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 16 అక్టోబర్ 2024 పేజీలు 9


## సైదాబాద్ జువెనైల్ హోమ్‌ను

# సందర్శించిన మంత్రి సీతక్క





హైదరాబాద్ మేజర్ న్యూస్: సైదాబాద్ జువెనైల్ హోమ్ మంత్రి సీతక్క మంగళవారం జువెనైల్ హోమ్ లోని పిల్లలతో కలిసే వాళ్లతో మాట్లాడడం భోజనం చేసి తమకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. జువెనైల్ హోమ్ పిల్లలతో సీతక్క మాట్లాడుతూ జువెనైల్ హోమ్ అంటే పరివర్తన కేంద్రం
ఇక్కడి నుంచి మంచి లక్షణాలతో బయటకు వెళ్ళాలి
ఎదుటివారిని గౌరవించాలి, ప్రేమించాలి అభిమానించాలి. చిన్న పొరపాటు కూడా చేయకూడదు ఇది శిక్ష కాలం కాదు శిక్షణా సమయం మీరు త్వరగా మీ అమ్మ నాన్న దగ్గరికి చేరుకోవాలని కోరుకుంటున్నాము. మీ అందరిలో మార్పు రావాలి మిగతా 2లో

## సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణపై

# కొనసాగుతున్న పర్యటన

### ఎల్బీనగర్, నాగోల్‌లో పలు పనులను పరిశీలించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగరంలో సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణ పై జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఓ అండ్ ఎం డివిజన్ 10, 11 పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎండీ అశోక్ రెడ్డి పర్యటించారు. ఎల్బీనగర్, నాగోల్ ప్రాంతాల్లో చేపడుతున్న డీ-సిల్టింగ్, సీవరేజ్, మ్యాన్ హోళ్ల పునర్ నిర్మాణం పనుల్ని ఆయన పరిశీలించారు.
ఓల్డ్ నాగోల్ విలేజ్ లో జీహెచ్ఎంసీ నిర్మించిన గతంలో సీవరేజ్ లైన్లను నిర్మించి వీటిని రెయిన్ వాటర్ డ్రైన్ కు అనుసంధానం చేసింది. ఇప్పుడు ఆ ప్రాంతంలో జలమండలి సీవరేజ్ నిర్వహణ చేపట్టింది.. మిగతా 2లో

## ఎంబిబిఎస్ విద్యార్థిని చదువుకి

# బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్ : మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీకి చెందిన బొజ్జ సురేష్ కూతురు బొజ్జ తులసి భవాని ఉస్మానియా ప్రభుత్వ మెడికల్ కాలేజిలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఫీజు చెల్లించలేక పోవటంతో విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబిబిఎస్ కు అయ్యే ఫీజు 29,000 వేల రూపాయల చెక్కును మంగళవారం తులసి భవాని ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజక వర్గ పరిధిలోని పేదవిద్యార్ధులకు ఎంబిబిఎస్ ఫీజు తానే చెల్లిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాసు, కుంటి కృష్ణ, అల్లాడి కృష్ణ యాదవ్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలి

- ఈనెల 22న కలెక్టరేట్ల ముట్టడికి పిలుపు
- రూ.4,500 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి
- జరగబోయే పరిణామాలకు సీఎం దే బాధ్యత
- మూసి ప్రక్షాళన కంటే ఫీజు రియంబర్స్‌మెంట్ రాష్ట్రానికి ముఖ్యం
- టి పి డి పి ఎంఏ అసోసియేషన్‌కు బీసీ సంక్షేమ సంఘం మద్దతు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆందోళన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మూసీ ప్రక్షాళన కంటే 11 లక్షల మంది విద్యార్థుల రూ. 4,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల ముఖ్యమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లను విద్యార్థులు ముట్టడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల రాష్ట్ర సదస్సులో ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో

# సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణపై కొనసాగుతున్న పర్యటన





**మొదటిపేజీ తరువాయి...** అయితే జీహెచ్ఎంసీ వర్షాకాలంలో రెయిన్ వాటర్ డ్రైన్ కు డీ-సిల్టింగ్ పనులు చేపట్టకపోవడంతో మురుగు పొంగి రోడ్లపైకి వస్తుంది. ఈ సమస్య పరిష్కారానికి ఇక్కడ కొత్త సీవరేజ్ పైపులైన్ నిర్మించి మూసీ లో ఉన్న సీవరేజ్ ట్రంక్ మెయిన్ కి అనుసంధానిచాలని ఎండీ సూచించారు. ఈ పైపులైన్ నిర్మాణానికి సర్వే నిర్వహించి అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.

తర్వాత ఎల్బీనగర్ లోని వాస్తు కాలని, హెూటల్ స్వాగత గ్రాండ్ పరిసర ప్రాంతాలకు ఎండీ వెళ్లారు. అక్కడ ఉన్న దాదాపు 15 కాలనీల్లో చాలా కాలంగా సీవరెజ్ ఔట్ లెట్ లేక మురుగు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇక్కడా మురుగు సమస్య పరిష్కారానికి ఔట్ లెట్ నిర్మించాలని సూచించారు. తక్షణ చర్యగా.. మ్యాన్ హెూళ్ళలలో పూడికతీత, సిల్ట్ తొలగింపు, ధ్వంసమైన వాటిని పునర్మించే పనులు చేపట్టాలని ఆదేశించారు.

కొన్ని ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ నిర్మించిన మ్యాన్ హెూళ్ళలో లోపలి వైపున ప్లాస్టరింగ్ చెయ్యకుండా వదిలిపెట్టడంతో అందులో పూడిక పెరిగిపోతుంది. ఇది క్రమంగా పెద్ద సమస్యగా మారే అవకాశం ఉండటంతో.. ముందు జాగ్రత్త చర్యగా, అలనాటి మ్యాన్ హెూల్స్ గుర్తించి వాటికి లోపలి వైపున ప్లాస్టరింగ్ పూర్తి చెయ్యాలని ఆదేశించారు.

అలాగే గతంలో ఉన్న ఇళ్ల స్థానంలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించిన్నారు కానీ .. కొత్త సీవరెజ్ పైపులైన్ మాత్రం నిర్మించుకోక.. పాతవాటినే ఉపయోగిస్తున్నారు. దీనివల్ల కూడా మురుగు సమస్య ఉత్పన్నం అవుతుంది. అలాంటి వాళ్లు పాత సీవరెజ్ పైపు లైన్ లను అప్ గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. ఇలాంటి వారిని గుర్తించి నుంచి అవరమైన మేరకు సీవరెజ్ పైపు లైన్ లను అప్ గ్రేడ్ చేసుకోవానికి నోటీసులు అందించాలని ఆదేశించారు. పలు హాస్పిటల్స్, హాస్టల్స్ లాంటి వాణిజ్య భవనాలు సిల్ట్ ఛాంబర్స్ నిర్మించుకోవడానికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఆపరేషన్స్ -2 స్వామి, సీజీఎం నాగేందర్, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా గత రెండు రోజులుగా తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కాలెజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టీపీడీపీ ఎంఏ) పిలుపుమేరకు సాగుతున్న కళాశాల బందుకు బీసీ సంక్షేమ సంఘం మద్దతును వారు కోరారు. ప్రైవేట్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ చేస్తున్న సంపూర్ణ బందుకు తమ మద్దతు ఉంటుందని ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరగబోయే పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని చెప్పారు. పది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీ ల అమలు, ఉద్యోగాల భర్తీల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వ నిర్వాహకంతో రాష్ట్రవ్యాప్తంగా 1000 కళాశాలలు మూతపడ్డాయని తెలిపారు. 48 గంటల్లో ఒకే దశలో పెండింగ్ స్కాలర్షిప్లు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కుట్రలో భాగంగానే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజులు చెల్లించటం లేదని ఆగ్రహించారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకల మాదిరిగా స్కాలర్షిప్లను 20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అప్పులు తెచ్చి నగరాన్ని సుందరీకరించే బదులు బకాయి ఫీజులు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రూ. 1200 కోట్లకు టోకెన్లు ఇచ్చి 11 నెలలు గడుస్తున్న ప్రభుత్వము పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. కుట్రలో భాగంగానే ఫీజులు చెల్లించడం లేదని ఆవేదన చెందారు. రాజకీయాలకు అతీతంగా విద్యా పరిరక్షణ కోసం అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ బీసీ యువజన సంఘం అధ్యక్షులు జిల్లేపల్లి అంజి, బీసీ నాయకులు గొరిగె మల్లేష్, అల్లంపల్లి రామకోటి, అనంతయ్య, టీపీడీపీఎంఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైదాబాద్ జువెనైల్ హెూమ్‌ను సందర్శించిన మంత్రి సీతక్క

**మొదటిపేజీ తరువాయి...** ఇలాంటి పరిస్థితుల్లో మీరు ఇక్కడికి రావాల్సి వచ్చిందో తెలియదు పరిస్థితుల ప్రభావం వల్ల మీరు ఇక్కడికి వచ్చి ఉండవచ్చు ఇక్కడ మీరు ఒక క్షణం వృధా చేసుకోవద్దు

ఈ అబ్జర్వేషన్ హెూం మీకు కచ్చితంగా అండగా ఉంటుంది.మీరు మానసికంగా బలోపెతం అవుతూ మంచి పౌరులుగా ఎదగాలి ఇక్కడ లైబ్రరీ, యోగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం ప్రభుత్వం నుండి పూర్తి ప్రదాతల పుస్తకాలు అందిస్తాం మీరు మంచి వ్యక్తులుగా ఎదగాలని దీవిస్తున్నాం మీ తల్లిదండ్రులు మిమ్మల్ని చూసి గర్వించే స్థాయికి ఎదగాలి మీ చిన్న తప్పుల వల్ల తల్లిదండ్రులు మానసికంగా బాధపడుతున్నారు వారు గర్వించేలా మీరు ఎదగాలి అందరూ కలిసిమెలిసి ఉండాలి గాంధీజీ బోధనలు అనుసరించి సోదర భావంతో మెలగాలి మానసికంగా, శారీరకంగా ఎదగాలి మీ సృజనాత్మకత కు పదును పెట్టండి మానవతా దృక్పథంతో సిబ్బంది పని చేయాలి.ఇక్కడ విద్యార్థులకు సపోర్ట్ గా ఉండాలి సేవా దృక్పథంతో విద్యార్థులతో మెలగాలి సొంత పిల్లలా చూసుకుని వారు ఎదుగుదలలో తోడ్పాటు అందించాలి త్వరగా విద్యార్థులంతా సొంత తల్లిదండ్రుల దగ్గరికి చేరుకోవాలని కోరుకుంటున్నట్టు సీతక్క తెలిపారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ సైదాబాద్ లోని స్పెషల్ అబ్జర్వేషన్ హెూమ్ సందర్శించడం జరిగింది. ఇక్కడ 72 మంది విద్యార్థులు ఉన్నారు.ఇక్కడ బాల నేరస్తులుగా వచ్చినవారిలో పరివర్తన తీసుకొస్తున్నాం

ఇది శిక్ష కాలం కాదు శిక్షణ కాలం అని చెప్పారు.మన ప్రభుత్వ అబ్జర్వేషన్ ఉన్నంతవరకు వాళ్ళలో మంచి పరివర్తన రావాలి

వాళ్లకి కావాల్సిన ఎడ్యుకేషన్, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నాము టాటా టెక్నికల్ సపోర్ట్ తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నాం విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నారు.ఇంకా అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతాం

తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి ఉంటారు.వాళ్లు పరివర్తన తెచ్చేందుకు మహిళ సంక్షేమ శాఖ నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు ఇక్కడ అవసరాలను సమీక్షించుకొని విద్యార్థుల కోరిన అన్ని వసతులను కల్పిస్తాం తొందరలో వారిని సత్ప్రవర్తన తీసుకొచ్చి ఇంటికి పంపిస్తాం

తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రి అనే భరోసా ఇస్తాం వారి టాలెంట్ను బయటికి తీసుకొచ్చి ట్రైనింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దాము అని తెలిపారు.జువెనైల్ హెూమ్ లోని పిల్లలకు మంత్రి సీతక్క చేతుల మీదుగా బట్టలు మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేయడం జరిగింది.

## బాలనగర్ సిఐ నరసింహ రాజుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా నరసింహ రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కూకట్ పల్లి నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి నసీర్ , అఫ్జల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కులీ కుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థలో జరుగుతున్న అవకతవకలను పరిష్కరించాలి




## కులి కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కులి కుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కులీ కుతుబ్షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సయ్యద్ శంషాద్ ఖాద్రి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అస్మాన్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాకు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ షాద్మాకి సంజీవ్ తోటి, ఉపాధ్యక్షులు సిద్ధప్ప, కార్యదర్శి ఆనంద్ లతో కలిసి వారు మాట్లాడారు. కులి కుతుబ్షా నగరాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. 1994 జీవో నెంబర్ 212 ప్రకారం కొంతమంది ఉద్యోగులను క్రమబద్ధీకరించి, వాస్తవ క్రమబద్ధీకరణకు అర్హులైన వారిని నిర్లక్ష్యం చేశారని అన్నారు. సంస్థలో ఎలాంటి విద్యుత్ కార్మికుని అవసరం లేకున్నా అనర్హుడైన ఎన్ జగన్మోహన్ ఉద్యోగిని అవుట్సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్నారని, అనర్హుడైన ఆది పెంటయ్య భార్య సుధారాణిని కారుణ్య నియామకం కింద తీసుకొని అర్హత ఉన్న ఏ పోచయ్యకు అన్యాయం చేశారని తెలిపారు. గత 28 సంవత్సరాలుగా సంస్థలో సూపరిండెంట్లుగా పని చేస్తున్న ఎన్ సురేందర్ ,బి అంజయ్య లను బదిలీ చేయాలని పేర్కొన్నారు. సంస్థలో లక్షలాది రూపాయల విలువ గలిగిన ఇనుప రాడ్లను దొంగిలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి షరతులు, లిఖితపూర్వక ఆదేశాలు లేకుండా గత 30 సంవత్సరాలుగా టైమ్ స్కేల్ పై పనిచేస్తున్న కార్మికురాలు రాములమ్మ ను అక్రమంగా తొలగించడం అన్యాయం అన్నారు. కనుక ఇటువంటి అవకతవకలపై జిహెచ్ఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పరిశీలన జరిపి సంస్థను కాపాడాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.



కాప్రా,మేజర్ న్యూస్..మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ గా నియమితులైన నాగిళ్ల బాల్ రెడ్డిని మంగళవారం పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి,నాయకులు రేగుళ్ల సతీష్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్,తదితర నాయకులు పాల్గోన్నారు.

# 'ట్రూ గుడ్' 9 మిలియన్ డాలర్లు సేకరణ

**- మొత్తం పెట్టుబడులు రూ.130 కోట్లకు చేరువ**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారత్‌లో అతిపెద్ద మిల్లెట్ ఆధారిత స్నాక్ బ్రాండ్ ట్రూ గుడ్ కంపెనీ బలోపేతానికి నిధులు సేకరించింది. పురో వెల్నెస్ నేతృత్వంలోని ఫండింగ్ రౌండ్‌లో తొమ్మిది మిలియన్ల డాలర్లు వచ్చింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు ఓక్స్ అసెట్ మేనేజ్‌మెంట్, వీ ఓషన్ ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా హాజరయ్యారు. వీరు ట్రూ గుడ్ వృద్ధికి మద్దతుగా నిలిచారు. ఈ నిధులను మౌలిక వసతులు, విస్తరణ, ఆవిష్కరణలు, బ్రాండ్ బలోపేతానికి ఉపయోగిస్తారు. ట్రూ గుడ్ మొత్తం పెట్టుబడులు రూ.130 కోట్లకు చేరుకున్నాయి. ట్రూ గుడ్ నవంబర్ 2021లో సిరీస్ ఏ రౌండ్ ద్వారా రూ. 55 కోట్లు సమీకరించింది. ఈ సంస్థ ఎఫ్ఎమ్‌సీజీ మార్కెట్‌లో పోటీని ఎదుర్కొంటూ.. ఆదాయాన్ని పెంచుకోవడంలో ఎప్పుడూ ముందు ఉంటుంది. లాభంపై దృష్టి పెట్టడం, రిటైల్ వ్యాపారాన్ని విస్తరించటం, ఆన్‌లైన్ అమ్మకాలను ప్రోత్సహించడం, కొత్త ప్రాంతాల్లో విస్తరించడం వల్ల పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొంది.
ఈ సందర్భంగా ఓక్స్ అసెట్ మేనేజ్‌మెంట్ పార్టనర్ వివేక్ ఆనంద్ పీఎస్ మాట్లాడుతూ ట్రూ గుడ్ ప్రతి ఏడాది విలువను పెంచుకుంటుందని తెలిపారు. ఇది ఈ సంస్థ వ్యవస్థాపకుడు రాజు భుపతి అసాధారణ నాయకత్వానికి నిదర్శనం అన్నారు. దీంతో బ్రాండ్‌పై విశ్వాసం మరింత పెరిగిందన్నారు. ఈ ప్రయాణంలో భాగం కావడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు.
ఈ సందర్భంగా ట్రూ గుడ్ వ్యవస్థాపకుడు, సీఈవో రాజు భూపతి మాట్లాడుతూ ఈ నిధులు మా వృద్ధి ప్రయాణంలో ఎంతగానో ఉపయోగపడనున్నాయని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, దేశం అంతటా పంపిణీ నెట్‌వర్క్ విస్తరణ, వినూత్నమైన మిల్లెట్ ఉత్పత్తులపై దృష్టి సాధించడానికి అవకాశం కల్పిస్తాయన్నారు. ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను సరసమైన ధరలలో అందరికీ అందుబాటులో ఉంచడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మా ఉత్పాదక సామర్థ్యాలను మెరుగుపరచడానికి, మరింత మంది వినియోగదారులను చేరుకోవడానికి, మా కస్టమర్ అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులతో ఆవిష్కరణలు చేయడానికి ఈ నిధులు మాకు సహాయపడతాయని పేర్కొన్నారు. ట్రూ గుడ్ ఆరోగ్యకరమైన స్నాక్స్ విభాగంలో తన మార్కెట్ వాటాను పెంచుకోవడంపై దృష్టి సారిస్తుందన్నారు. మిల్లెట్ ఆధారిత చిరుతిండి విభాగంలో అగ్రగామిగా ట్రూ గుడ్ బ్రాండ్‌ను స్థాపించడానికి కంపెనీ సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ బ్రాండ్ 2018లో స్థాపించబడిందన్నారు. ట్రూ గుడ్ చిక్కీలు, ప్రోటీన్ బార్‌లు, న్యూట్రి బార్‌లతో సహా మిల్లెట్ ఆధారిత స్నాక్స్‌లకు ప్రసిద్ధి చెందిందన్నారు.

## పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ పుట్టినరోజు సందర్భంగా కొండగట్టు అభయ ఆంజనేయ స్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తో కలిసి డివిజన్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ఆయనను భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్ రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తిక్, డివిజన్ నాయకు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## రాం లీలా విజయవంతానికి సహకరించిన మల్కాజిగిరి పోలీసులకు కృతజ్ఞతలు - శ్రీనివాస్ ముదిరాజ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతమ్‌నగర్ లోని దుర్గామాత ఆలయం వద్ద "రాం లీలా ప్రోగ్రాం" సందర్భంగా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించి, శాంతియుత వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందు కు సహకరించిన మల్కాజిగిరి పోలీసులకు,ఈ కార్యక్రమ నిర్వాహకులు, బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన, మల్కాజిగిరి పోలీసు స్టేషన్ కు వెళ్ళి ఎస్ హెచ్ ఓ ఎస్. సత్యనారాయణను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, మోమెంటోను అంద చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు మనోజ్, గణ, రాకేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రో కబడ్డీ క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ చేయూత






హయత్ నగర్, మేజర్ న్యూస్: అండర్-14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం యూనిఫాం, షూస్ నీ ఏసీపీ నరేష్ రెడ్డితో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయికి ఎంపికవడం అభినందనీయమని కొనియాడారు. ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించాలని, చిన్నప్పటి నుండి క్రీడల మీద ఆసక్తి కలిగి వుండాలని విద్యార్థులతో అన్నారు. అనంతరం క్రీడాకారులను వారు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోచ్ శంకర్, మమత, వెంకటేష్, రవి కుమార్, జయప్రద, మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు, సద్దుల బతుకమ్మ వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: దేవి నవరాత్రి ఉత్సవాలు, సద్దుల బతుకమ్మ వేడుకల్లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన ఉత్సవాల్లో పాత హయత్ నగర్ ప్రాంతంలోని కాస్ బాగ్, ముదిరాజ్ సంఘం, నేతాజీ యువజన సంఘం (దసరా దేవాలయం) వద్ద అమ్మవారిని కార్పొరేటర్ దర్శించుకుని, బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ప్రజల సంప్రదాయ, ఆచారాలకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సెట్విన్ ఆధ్వర్యంలో ఎల్విజి కోర్సులలో... దరఖాస్తుల ఆహ్వానం

చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఎల్పిజి రంగంలో ఉపాధి అవకాశాలను సద్వోగం చేసుకోవడానికి వివిధ కోర్సుల్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె వేణుగోపాలరావు వివరించారు. ఎల్పిజి మెకానిక్ (మూడు నెలలు), ఎల్పిజి డెలివరీ బాయ్ (రెండు నెలలు) ప్రవేశ పెట్టడం జరిగిందని, తమ సంస్థకు చెందిన శిక్షణా కేంద్రాలైన మోతి గల్లి, సీతాఫల్మండి లో ప్రవేశపెడుతున్నామని, శిక్షణ ను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ఎల్పిజి డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎల్పిజి ఫోరం లలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కూడా తెలంగాణ ఎల్పిజి డిస్ట్రిబ్యూషన్ వారి సహకారంతో నిర్వహించబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు 9010157312 లేదా 8142439336 ద్వారా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని మంగళవారం మౌలాలి,ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు వంశీ ముదిరాజ్, మండలి చిన్నాయాద వ్, సూర్యప్రకాష్, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.- (మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

## గోడను కూల్చిన వారిపై కేసు నమోదు



హయత్ నగర్, మేజర్ న్యూస్: పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్యకు కేటాయించిన 600 గజాల స్థలంలో ఆయన ప్రహరీ గోడను నిర్మించుకున్నారు. కాగా, నిర్మించిన గోడను గత గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కూల్చడంతో, రెవెన్యూ, పోలీసులు దగ్గరుండి గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. గోడ కూల్చిన సదరు గుర్తు తెలియని వ్యక్తులపై హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విచారణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR
OS No.743 OF 2024
Between:
Gopidi Sriram Reddy And two others ... Plaintiffs
And
All concerned and another ... Defendants
To,
All Concerned ... Defendant No.1
Please take notice that the plaintiffs have filed the above Suit bearing OS No.743/2024 on the file of Hon'ble Junior Civil Judge cum VII Additional Metropolitan Magistrate at Hayathnagar against you and another to declare them as legal heirs of late Smt. Gopidi Jyothi w/o G. Sriram Reddy The above matter stands posted to 21.10.2024 at 10.30 hours before the above Court for appearance of any person/(s) opposing the same either in person or through an advocate failing which they would be set ex parte and the matter would be decided on merits as per the records.
SCHEDULE OF PROPERTY No.1
All that open Plot No.189 admeasuring 420 Square yards or its equivalent to 351.2 square meters in Survey No.293/10/P of Bandaravirala Village, Abdullapurmet Mandal, Ranga Reddy district within the boundaries as follows:-NORTH : Proposed Gym Yoga & Plot No.196, SOUTH : Plot Nos.190 & 195, EAST : Road, WEST : 30' Wide Road 86 Gum Yoga
SCHEDULE OF PROPERTY No.2
All that open Plot No.26 admeasuring 175 Square yards or its equivalent to 146.3 square meters in Survey Nos.121, 131 and 132 of Pedda amberpet Village, Abdullapurmet Mandal, Ranga Reddy district within the boundaries as follows:-NORTH : Neighbours land SOUTH : 25' Wide Road EAST : Owner's Land WEST : Plot No.25
By order of the Court
G. Narasimha, Advocate
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL COURT JUDGE, CITY CIVIL COURT.
AT: HYDERABAD.
OS.N0.1242 of 2022
BETWEEN:
Devenapalli Rajeshwari ..PLAINTIFF
AND
Barrela Malliah ..DEFENDANT
To:
B.MALLAIAH S/O. Late B. Muthyala, aged about 52 years, Occ: Business, R/o. H,No. Plot No.25, Ranganayakula, Peddemma Colony, Hayathnagar Mandal, Ranga Reddy District.
( DEFENDANT )
NOTICE
PLEASE TAKE NOTICE that the above said Plaintiff has filed the above suit for Recovery of Money against you before this Hon'ble court and this Hon'ble court has directed for service of Notice to you. The above case is posted for your appearance on 30-10-2024 at 10:30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.
// BY ORDER OF THE COURT //
KHADIZA KHANAM,
ADVOCATE,
H.No.9-4-90, Champapet,
Muslim Basthi Near Jama Masjid, Ranga Reddy District,
T.S. 500079
Cell No:: 6305821519.

# యూటర్న్ సమస్యల వల్ల ప్రజలకు అవస్థలు : కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఎల్. బి. నగర్ నుంచి మల్కాపూర్ వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల హయత్ నగర్ లో యూటర్న్ సమస్య ప్రధానంగా మారిందని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ట్రాఫిక్, జాతీయ రహదారుల రోడ్ విస్తరణ అధికారులతో కలిసి హయత్ నగర్ పుల్లారెడ్డి స్వీట్ హౌస్ వద్ద ఎల్. బి. నగర్ నుండి మల్కాపూర్ నిర్మిస్తున్న జాతీయ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు విస్తరణ పనుల వల్ల హయత్ నగర్ లో యూటర్న్ సమస్య ప్రధానంగా ఏర్పడుతుందని, హయత్ నగర్ నుండి వనస్థలిపురం వరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఒక యూటర్న్ ఉంటే దాదాపు 3 కిలోమీటర్ల తర్వాత ఆటో నగర్ వద్ద ఒక యూటర్న్ ఉందన్నారు. రోడ్డుకు ఇరువైపులా వందలాది కాలనీలు ఉండడంతో కాలనీ వాసులు చిన్న పని కోసం రోడ్ ఎక్కిన దాదాపు మూడు 3 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయవలసి వస్తుందని, రోడ్ నిర్మాణ పనుల విషయానికి వస్తే పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా కానీ, హయత్ నగర్ ఆర్టీసీ కాలనీ, అదేవిధంగా పలుచోట్ల రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాకుండానే మధ్యలోనే నిలిపి వేశారన్నారు. అనంతరం ఇట్టి సమస్యల పైన తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అడిషనల్ ట్రాఫిక్ డీసీపీకి ఆయన కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భాగ్యలత వద్ద ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను కూడా ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులు, బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు గంగాని శ్రీను, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్వాల్ వాసులకు సుధీర్ఘ కాలం వైద్య సేవలందించి బదిలీపై వెళ్తున్న వైద్యురాలు, సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

ఆల్వాల్, మేజర్ న్యూస్ :ఆల్వాల్ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో వైద్యురాలిగా వైద్య సేవలందించిన డాక్టర్. ప్రసన్న లక్ష్మి, వీరయ్య,భాస్కర్ లు బదిలీపై వెళ్తున్న నేపధ్యం లో కార్పొరేటర్ సభిత అనిల్ కిషోర్, ఉద్యమకారుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఇతర ప్రముఖులు, వైద్య సిబ్బంది వారికి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని పులమాలలు, షాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్. ప్రసన్న లక్ష్మి ఆల్వాల్ ప్రాథమిక కేంద్రం లో సుమారు 13 సంవత్సరాలు సుధీర్ఘ కాలం వై ధ్య సేవలను ఆదించడమే కాక, రోగులతో మెర్యాదగా నడుచుకొంటూ ఇక్కడి ప్రజల మనసుల్లో మంచి చోటు సంపాదించుకున్నారాన్నారు. అలాగే వీరయ్య తన ఈ ఆసుపత్రిలో 19సంవత్సరాలు పనిచేశారాని భాస్కర్ సుమారు 6 సంవత్సరాలు నిజాయితీగా సేవలందించారన్నారు. ప్రతి ఉద్యోగికి బదిలీ, తప్పదని అందులో భాగంగా ఈ ముగ్గురు బదిలీపై వెళ్తున్నందున వారి సేవలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్నామని అన్నారు. కార్యక్రమంలో దా. ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ అల్వాలుతో నాకు ఉన్న సంబంధం విడదీయరానిదని, మీ అందరి సహకారం తో నేను ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సేవ చేయగలిగానని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్



కిషోర్, చెట్ల వారి కుటుంబం రాజు, రవి, లక్ష్మణ్ , ఉద్యమకారుల ఫోరం జనరల్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి ,అనిల్ కిషోర్ గౌడ్, దయాకర్, రవి, భాస్కర్ , డాక్టర్ శైలజ డాక్టర్ రాజేందర్ , డాక్టర్ అనగ్,డాక్టర్ శ్వేత ,రూప వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యమకారుల ఫోరం జనరల్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి ,అనిల్ కిషోర్ గౌడ్, దయాకర్, రవి, భాస్కర్ , డాక్టర్ శైలజ డాక్టర్ రాజేందర్ , డాక్టర్ అనగ్,డాక్టర్ శ్వేత ,రూప వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పీఏసీ చైర్మన్,శాసన సభ్యులు అరికపూడి గాంధీ జన్మదిన వేడుకలు







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం కొండగట్టులోని లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో అభిమానులు,పార్టీ కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి ఆశీర్వచనాలు అందించారు.స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదం , స్వామి వారి చిత్రపటాన్ని ఎమ్మెల్యే గాంధీకి అందజేశారు. అనంతరం కొండగట్టులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్,మియాపూర్ డివిజన్,హఫీజ్ పెట్ డివిజన్, మాదాపూర్ డివిజన్, గచ్చిబౌలి డివిజన్ నాయకులు, కార్య కర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అరెకపూడి గాంధీ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.









# ఫాలున్ దాఫాతో మానసిక రుగ్మతలు దూరం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సత్యం, దయ, సహనములనే మూడు విశ్వసూత్రాలను అనుసరించి శరీరం, హృదయం, మనస్సులను ఎలా ఉన్నతీకరించుకోవచ్చునో తెలిపే ఆధ్యాత్మిక సాధనం ఫాలున్ దఫా గా గురువులు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆధ్యాత్మిక సాధకులు భరత్ తో కలిసి ఆయన మాట్లాడారు. 1992లో చైనాలో ఆవిర్భవించిన ఈ ఆధ్యాత్మిక సాధన ప్రపంచమంతటా విస్తరించిందని తెలిపారు. నేడు 114 దేశాలలో 10 కోట్ల మంది దీనిని సాధన చేస్తున్నట్లు చెప్పారు. 2007లో న్యూజిలాండ్ లో తాను ఈ ఆధ్యాత్మిక సాధనను నేర్చుకున్నట్లు తెలిపారు. సమయంతో పని లేకుండా దీనిని సాధన చేయవచ్చని వెల్లడించారు. జువాన్ ఫాలూన్ పుస్తకం చదవడం మూలంగా చాలా ప్రశాంతమైన ఆనందమైన అనుభూతిని అను భవించవచ్చునని తెలిపారు. ఇందులో తొమ్మిది రకాల బోధన అభ్యాసాలు ఉంటాయని తెలిపారు. ఈ ఫాలున్ దఫా అభ్యాసాలను నగరంలోని పాఠశా లలు, జైల్స్, పోలీస్ శిక్షణ కేంద్రాల్లో ఉచితంగా బోధిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కల వారు తమను సంప్రదిస్తే ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అత్యాధునిక సదుపాయాలు కలిగిన శ్రావణి హాస్పిటల్ ప్రారంభం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన శ్రావణి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 2వ బ్రాంచి ని కూకట్పల్లిలో కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ అనగాని మంజుల, జిఎస్టి కమిషనర్ శ్రీలీల కూకట్పల్లి సిఐ వెంకటేశ్వరరావు ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో శ్రావణి హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం హాస్పిటల్ సీఈవో డాక్టర్ శ్రావణి చెట్టుపల్లి, ఆసుపత్రి ప్రెసిడెంట్ డాక్టర్ నవీన్ చెట్టుపల్లి, ఎండి డాక్టర్ హరీష్ తరిగొప్పుల మాట్లాడుతూ అనస్థీషియాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ, ఆంకాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, పీడియాట్రిక్స్, క్రిటికల్ కేర్, సహా అనేక రకాల వైద్య సేవలను 24 గంటలు, క్రిటికల్ కేర్ వంటి సదు పా యాలు అందుబాటులో అతి తక్కువ ధరలకు అందిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# ఘనంగా కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి జన్మదిన వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ పరిధిలోని నేతాజినగర్ చౌరస్తాలో స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై కార్పోరేటర్ స్వర్ణరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సీతారాంరెడ్డి,డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, ఎఎస్ రావునగర్ కాంగ్రెస్ అధ్యక్షులు కెశెట్టి ప్రసాద్,నాయకులు పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి,కందిగూడ బాబురావు,నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## మైనంపల్లి హన్మంతరావు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పోరాడిన విప్లవయోధుడు మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అని, ఆయన మరణం ప్రజాఉద్యమాలకు తీరని లోటని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళ వారం ఆయన, మౌలాలి జవహార్ నగర్ లోని సాయిబాబా నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ..ప్రొఫెసర్ సాయిబాబా మృతి బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సాయి బాబా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని తనదైన శైలిలో ఉరుకలెత్తించారన్నారు. ఈ ఉద్యమా నికి నాయకత్వం వహించి, ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్రం ఎందుకు అవసరమో యావత్తు సమాజానికి ఆయన తెలియజేశా రని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఉద్యమ కెరటం సాయిబాబా అన్నారు. ప్రస్తుత అసమానతల సామాజిక వ్యవస్థను సమూలంగా మార్చాల ని, తాడిత, పీడిత ప్రజలు, దళితులు, ఆదివాసీల విముక్తి కోసం నిరంతరం తపించిన గొప్ప వ్యక్తి, మానవతావాది సాయిబాబా అని కొనియాడారు. 90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ జి.ఎస్ సాయిబాబా పై అక్రమ కేసులు బనాయించి, పది ఏళ్ళు ఆయనను జైల్లో నిర్భందించి, వైద్యం అందించకుండా ఇబ్బందులకు గురి చేసినా, తను నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన రాజీ లేని పోరాటం చేశారని గుర్తు చేశారు. సాయి బాబా ఆశయసాధనకు కృషి చేయడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జి ఎన్ వీ సతీష్ కుమార్, బి కె శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, మౌలాలి డివిజన్ అధ్యక్షు లు వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, పీవీవీ సత్య నారాయణ, ప్రతాప్ రెడ్డి, దర్మసహాయం,ఫరూఖ్, సత్య నారాయణ, మైముదా బేగం, షేక్ జాన్ బీ, చుంకు శ్రీనివాస్,రఘుయాదవ్, వెంకటేష్, మందభాస్కర్, షకీల్, ఫైజల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ సిటీని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చాలి

▸▸ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ▸▸ చెత్తని బయట పారేస్తే చర్యలు తప్పవు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ప్రతి ఇంటి నుండి 100% చెత్త సేకరణ చేసి హైదరాబాద్ సిటీని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చాలని గ్రేటర్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పరిశుద్ధ కార్మికులకు సూచించారు . ఈరోజు డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి తో కలిసి స్వచ్ఛ ఆటో రిక్ష లను పరిశుద్ధ కార్మికులకు డిప్యూటీ మేయర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, కాలనీ లతో పాటు స్లమ్ ఏరియాలో కూడా చెత్త సేకరణ చేపట్టాలన్నారు. స్వచ్ఛ ఆటో రిక్షాలు ప్రతి రోజు 5:00 గంటలకు తమకు కేటాయించిన ఏరియాలో క్రమం తప్పకుండా చెత్త సేకరణను చేపట్టడం ద్వారా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్త ను బయట పారవేసే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు, డ్రెస్ కోడ్ తో కూడిన టీ-షర్టులను, హెల్త్ కార్డులతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ లో హైదరాబాద్ ను ముందంజలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్, సన్నీ, రాజ్ తదితరులు పాల్గొన్నారు.



విజయదశమి (దసరా) సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి లను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగా రావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర ప్రారంభించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ హరి ?హరక్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం, 10వ మహా పాదయాత్ర శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం కర్మన్ ఘాట్ నుండి శబరిమల వరకు, గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల మహా పాద యాత్ర శబరిమలై వరకు. పాదయాత్ర జెండా ఊపి ప్రాంభించన ఆలయ వ్యవస్థాపకులు - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి.

మాలధారణ చేసి మణికంఠుడి దర్శనానికి వెళ్తున్న స్వాముల పాదయాత్ర విజయవంతం కావాలని అయ్యప్ప స్వామి శరణు ఘోష, భజనలు చేసుకుంటూ గురుస్వాములు, స్వాములు పాదయాత్రలో ముందుకు సాగారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, విజ్ఞేశ్వర్ రెడ్డి, గురు స్వాములు రాజశేఖర్ రెడ్డి గురుస్వామి, కోయలకొండ సునీల్ కుమార్ గురుస్వామి, మోహన్ గురుస్వామి, ఆంజనేయులు గురు స్వామి, మక్తల్ విజయ్ గురుస్వామి, సురేష్ స్వామీ, ఓం స్వామి, మనిష్ స్వామి, మరియు ఆల వెంకటరెడ్డి, చేగోని మల్లేష్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, ఉమేష్ గౌడ్, నరేందర్ గౌడ్, దోష మహేష్, డబ్బికార్ కిరణ్ మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సువర్ణ భారతి వేడుక...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శంకర మఠం, లో ప్రముఖ ప్రవచన కర్త సమన్వయ సరస్వతీ బిరుదాంకితులు డాక్టర్ సామవేదం షణ్ముఖ శర్మ ఉపన్యాసం జరిగింది. దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురు భారతీ తీర్థ మహా స్వామీ సన్యాస స్వీకార 50 వ సంవత్సర ' సువర్ణ భారతీ మహోత్సవం ' భాగంగా సామ వేదం షణ్ముఖ శర్మ గారు శృంగేరి పీఠ విశిష్ఠత ను, మహా స్వామీ వైభవాన్ని కళ్లకు కట్టినట్టు గా వినిపించారు. ఆయన మాట్లాడుతూ ఆది శంకరులు కేవలం 32 ఏళ్లు మాత్రమే జీవించారని , ఈ సమయం లోనే కేరళ లోని తను నివసిస్తున్న కాలడి నుండి ఓంకారేశ్వర నర్మదా నది వరకు అతి పిన్న వయసులోనే వెళ్లి వేదం , సనాతన ధర్మం గురించి ప్రజలకు తెలియ చెప్పారని, ఆయన చిత్ర పటం ప్రతీ వ్యక్తి ఇంట్లో ఉంచు కోవాలని పేర్కొన్నారు. దేశం లో ఉన్న చతురామ్నా యా పీఠాలు , వాటి వల్ల సనాతన ధర్మం పరిడిల్లుతోందని అన్నారు. శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ భారతీ తీర్థ మహా స్వామీ వారు ఆది శంకరులు గురించి ఎన్నో సందర్భాల్లో వ్యాఖ్యానించారని, అవి అన్నీ గుర్తు పెట్టుకోవాలని సామ వేదం షణ్ముఖ శర్మ గారి ప్రవచించారు. ఈ కార్యక్రమం శృంగేరి పీఠం యూనిట్ అహం బ్రహ్మాస్మి ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంస్థ కార్య కర్త లు ప్రవీణ్ కులకర్ణి, బీజేపి గీతా మూర్తి, ఇతరులు కార్యక్రమం నిర్వహణ లో సహాయం చేసారు. అటు తర్వాత సామ వేదం షణ్ముఖ శర్మ ని సంస్థ కార్య కర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా పూర్వ రాష్ట్ర అధ్యక్షురాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే గీతా మూర్తి మరియు దర్శనం శర్మ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# పిజెఆర్ ఫౌండేషన్, అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలపై అవగాహన సదస్సు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఇందిరా నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో పి జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచంద్ర సుంకు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టైలరింగ్, బ్యూటీషియన్, పేపర్ ప్లేట్స్ తయారు చేయుట, డ్రైవింగ్,.... నేర్పించి తదుపరి మిషనరీ కొనుగోలుకై 70 % డబ్బులు ఫౌండేషన్ వారు ఇస్తారని 30% డబ్బులు శిక్షణ తీసుకున్న వాళ్లు భరిస్తే వారికి మిషనరీ ఇప్పిస్తామని తెలియజేశారు. ఆసక్తి ఉన్న మహిళలు, పురుషులు తమ పేర్లను అప్లికేషన్స్ ద్వారా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పి జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి ,అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచంద్ర సుంకు తో పాటు మహిళలు పాల్గొన్నారు.

# పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కొండగట్టు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆరికిపూడి గాంధీ కి భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లక్ష్మీనారాయణ, చర్ల రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, తడికల రాజిరెడ్డి, ఎల్లం నాయుడు, డాకూరి అక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, అబ్బులు భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్, సాయి, టైల్స్ శ్రీను ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దివ్య ఆలయ యాత్రలో భాగస్వాములు అవ్వండి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఇండియన్ రైల్వేస్- భారత్ గౌరవ్ రైలు పథకం కింద మొట్టమొదటి మరియు ఏకైక ప్రైవేట్ సెక్టార్ సర్వీస్ ప్రొవైడర్ సౌత్ స్టార్ రైల్, మరియు టూర్ టైమ్స్ ల ఆధ్వర్యంలో దివ్య ఆలయ యాత్రను చేపడుతున్నట్లు ఏపీ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ రమేష్ అయ్యంగార్ సౌత్ స్టార్ ప్రొడక్ట్ డైరెక్టర్ విగ్నేష్ లు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ.. భారతదేశం యొక్క అతిపెద్ద టూరిస్ట్ రైలు సర్వీస్ ఆపరేటర్, కర్నాటకకు ప్రత్యేక రైలును ప్రకటించిందన్నారు. ఇది ప్రజలకు కర్ణాటక ఆలయాలను సందర్శించడానికి గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 9 రోజుల్లో అన్ని కలిసిన ప్యాకేజీ పర్యటన డిసెంబర్ 05న ప్రారంభమవుతున్నదున బుకింగ్‌లు తెరవబడినట్లు పేర్కొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలకు గొప్ప అవకాశం గా చెప్పారు. 9 రోజుల వ్యవధిలో కర్ణాటకలోని అత్యంత ప్రముఖ దేవాలయాలు - నవబృందావనం, గోకర్ణ, మురుడేశ్వర్, కొల్లూరు, శృంగేరి, హొరనాడు, ధర్మస్థల, కుకి సుబ్రమణ్య, మైసూర్, శ్రీరంగపట్నం, మేల్కోటేలను సందర్శించవచ్చునని అన్నారు.

డిసెంబర్ 9, సోమవారం - ధర్మస్థల మంజునాథ స్వామి దర్శనంబీ డిసెంబర్ 10, మంగళవారం - కుక్కే సుబ్రమణ్య స్వామి దర్శనం, సర్ప దోషం/ కుజ దోషం పూజ చేసే అవకాశం. ఈ యాత్రలో పాల్గొని గోకర్ణలోని నక్షత్రం, తిథీతో సంబంధం లేకుండా పిండ తర్పణం చేసి మన పూర్వీకుల ఆశీసులు పొందే సదవకాశం కలగనున్నట్లు చెప్పారు.పూర్తిగా ఏసి రైలులో గమ్యస్థానాలు మరియు మార్గాల గురించి సమాచారం కోసం పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌లు, సీసీటీవీ కెమెరాలు, ప్రతి కోచ్‌కు టూర్ మేనేజర్ వంటి అనేక రకాల సౌకర్యాలు కలిగిస్తున్నట్లు స్పష్టం చేశారు.

ఈ ప్యాకేజీలో ఉల్లిపాయ మరియు వెల్లుల్లి లేకుండా దక్షిణ-భారత వంటకాలు వడ్డించనున్నట్లు చెప్పారు. ప్రయాణీకులు గమ్యస్థానాలను సందర్శించేటప్పుడు తమ లగేజీని కోచ్‌లో ఉంచుకోవచ్చునని, లగేజీకి రక్షణ కల్పించేందుకు ప్రతి కోచ్‌కు సెక్యూరిటీ గార్డులను నియమించామని అన్నారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజల కోసం గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, నల్గొండ, మిర్యాలగూడ, సికింద్రాబాద్‌లలో రైలు ఎక్కేందుకు వీలు కల్పిస్తున్నారు.ఈ ప్రయాణం సీనియర్ సిటిజన్లకు ఒక చక్కటి అవకాశం.ప్రయాణ సమయంలో నిర్ధా రించబడిన ప్రదేశాల్లో వసతి కలిపించబడుతుంది.అలాగే ప్రయాణీకులకు ఐడి కార్డులు ఇవ్వబడతాయి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ ప్రయాణం కోసం లీవ్ ట్రావెల్ కన్సెషన్ (ఎల్ టి సి)ని ఉపయోగించవచ్చు మరియు రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ చేసుకొనవచ్చునని వెల్లడించారు.ప్యాకేజీ థర్డ్ ఏసీకి రూ. 33,000/-, థర్డ్ %ూాజ% ప్రీమియం రూ. 37,000/- మరియు సెకండ్ ఏసీకి రూ. 40,000/- తో ప్రారంభమవుతుంది. ప్రయాణికులు %షఆ.తీఖఅఅ-ీశబతీ.ఱఅ% లేదా 93550 21516 ద్వారా బుకింగ్‌లు చేయవచ్చునని వారు స్పష్టం చేశారు.

# శవర్మ తిని, ఆల్వాల్‌లో పలువురికి అస్వస్థత.-మొద్దు నిద్రలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు

**- శవర్మ తింటే ఆసుపత్రి పాలే - మటన్, చికెన్, బీఫ్ మాంసంతో రోల్స్‌లా తయారు ఆకర్షితులై తింటున్న యువత**

ఆల్వాల్,మేజర్ న్యూస్ :ఆల్వాల్ పి. ఎస్., సర్కిల్ పరిధిలోని లోతు కుంట లో శ్వర్మ తిని పలువురు అశ్వస్థత కు గురై ఆసుపత్రిలో పాలయ్యారు. మంగళవారం లోతుకుంట లోని గ్రిల్ హౌస్ లో శవర్మ తిన్న కొందరు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. ఇదే కేంద్రం లో కల్తీ షావర్మ తిని అనారోగ్యానికి గురికావడం తో నెలరోజుల క్రితం మూసివేసిన ఈ గ్రిల్ సెంటర్ కొందరి అండదండలతో తిరిగి తెరిచారని స్థానికులు ఆరోస్తున్నారు. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా ఫుడ్ ఇన్స్పెక్టర్లు పట్టించుకోకపోవడం పట్ల మతలబు ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హొటల్స్, ఫుడ్ కోర్ట్ లు, గ్రిల్ సెంటర్ లు, బేకరీ లు యాదేచ్ఛగా కల్తీ ఆహార పద్దారతాలతో తయారు చేసి విక్రయిస్తున్నా అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు లేదని, మామూళ్ళ మత్తులో జోగుతూ ప్రజారోగ్యా న్ని గాలికి వదిలేస్తున్నారని వాపోయారు. శవర్మ అనే వంటకం మన ప్రాంత వంటకం కాదని, మధ్య ప్రాచయం లో, టర్కీ లో పుట్టిన ఈ వంటకం మన వరకు పాకిందని, ఈ వంటకం ఆయా ప్రాంతాల్లో ఆహారపు అలవాట్లలో ఒకటిగా వారికి అలవాటు గా మారిందని, ఈ కొత్త వంటకానికి ఆకర్షితులై యువత మనకు ఆలవాటు లేనీ ఈ వంటకు మన వంటికి పడదని యువత గ్రహించి తినడం మానివేయాల నే విషయాన్ని




గ్రహించి ఆరోగ్యాల్ని కాపాడుకోవాలను పలువురు వైద్యులు, సూచిస్తున్నారు. ఇది ఏమైనా ఫుడ్ ఇన్స్పెక్టర్స్ మొద్దు నిద్ర విడి క్షత్ర స్థాయిలో ఆహార పదార్థలను తయారు చేసి విక్రస్తున్న హొటల్స్, బేకరీ, ఫుడ్ కోర్ట్, గ్రిల్ సెంటర్, శావర్మ సెంటరలపై నిరంతర పర్యవేజషణ చేసి ఆరజాల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కాసులు పెట్టీ, వారు నడుపున్న ఇ సెంటర్ లను మూసివేయాలని కోరుతున్నారు.

# భాగ్య నగర్‌లో బంగ్లాదేశ్ పరిస్థితి..! - విశ్వ హిందూ పరిషత్

**- ఏ హిందు దేవాలయాల ధ్వంసం వెనక దాగి ఉన్న కుట్రను వెలికితీయాలి**

**- ఏ పిచ్చి వాళ్లకు హిందువుల దేవాలయాలే కనిపిస్తున్నాయా..?**

**- ఏ మసీదులు, చర్చీలు కనపడవా..?**

**- ఏ విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముఖ్ ప్రతినిధి పగుడాకుల బాలస్వామి**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:భాగ్యనగర్ లో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందనీ, హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందనీ విశ్వ హిందూ పరిషత్ ఆరోపించింది. ఆలయాల్లోని విగ్రహాలు ధ్వంసమవుతున్నాయనీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దేవాలయాల పరిస్థితి మరింత అధ్వానంగా మారిందనీ విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముఖ్ ప్రతినిధి పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం భాగ్య నగర్ లో దేవాలయాల వరుస విధ్వంసం వెనక భారీ కుట్ర దాగి ఉన్నదనే అనుమానం వ్యక్తం అవుతోందనీ, గత కొద్దిరోజులుగా భాగ్యనగర్ లోని హిందూ దేవాలయాలను కొందరు దుండగులు ధ్వంసం చేస్తున్నారనీ అన్నారు. మత సామరస్యాన్నీ దెబ్బతీయడానికే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారనీ అందులో భాగంగా గానే సంతోష్ నగర్ రక్షపురంలోని అమ్మవారి దేవాలయాన్ని ఇద్దరు ఇతర మతస్థులు అకారణంగా ధ్వంసం చేశారనీ తెలిపారు. కానీ పోలీసులు ఆ దుండగులకు మతిస్థిమితం లేదని కేసును నిర్వీర్యం చేశారనీ, ఇలాగే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్?లో కూడా దుర్గామాత విగ్రహం ధ్వంసం చేస్తే మతిస్థిమితం లేని వ్యక్తిని చూపిస్తున్నారనీ ఆరోపించారు. మాసబ్ ట్యాంక్ దగ్గర దుర్గామాత దగ్గర గొడ్డు మాంసం వేయడంతో అపవిత్రం చేయడం జరిగిందనీ, ఇటీవల సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం చూస్తే... భాగ్యనగర్ లో పెద్ద కుట్ర దాగి ఉన్నదని స్పష్టమవుతోందన్నారు. ఈ విషయం లో వెంటనే నిఘా సంస్థలు స్పందించి , ఆ కుట్ర వెనకాల ఏ శక్తి ఉన్నదో వెంటనే గుర్తించాలనీ డిమాండ్ చేశారు . భ్యాగ్యనగర్ లో మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కొన్ని మత ఛాందసవాదులు కుట్రలు పన్నుతున్నారు. దుండగులను గుర్తించి భాగ్యనగర్ ప్రతిష్ట ను కాపాడి శాంతి భద్రతలు అదుపులో ఉంచేలా చర్యలు తీసుకోవాలనీ లేకపోతే శాంతి భద్రతల కు పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని బాలస్వామి అవేదన వ్యక్తం చేశారు.

## అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో కింగ్ కోటి, పరదా గేట్, షేర్ గెట్ ప్రాంతంలో మున్సిపల్, జలమండలి, శానిటైజేషన్ , హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం పర్యటించారు. స్ట్రీట్ లైట్స్ , సిసి రోడ్లు, సవరేజ్ లైన్లు, చెట్ల ట్రిమ్మింగ్ రైన్ వాటర్, ఎలక్ట్రికల్ పోల్స్ వంటి సమస్యలను ప్రజలు కార్పొరేటర్ పరిశీలనకు తెచ్చారు. వెంటనే స్పందించి అధికారులకు ప్రజల సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ కుమార్, సోహెల్ జాబరీ, మన్సూర్ బిన్, ముజఫర్ బేగం, సోహెల్ అన్సారి, సౌత్, నదీమ్, జే ఆర్ సందీప్,కొండయ్య,హితేష్, జగదీష్, ఆదర్శ్, స్థానికులు అజ్మత్ అలీఖాన్, బంటి, మెహదీ అలీ, కైసర్ అబూ, అబ్దుల్ రహీం, ఫారూఖ్, ఆరిఫ్ సాది, సైదలి అలీ, తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి ఉరిటి వెంకట్ రావు ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



చందానగర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉరిటి వెంకట్ రావు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప స్వామికి 21వ మహాపడి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.చందానగర్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన మహాపడిపూజ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఉదయం యజ్ఞం, పూర్ణాహుతి, అభిషేకం, స్వామివారి భజనలు, అనంతరం మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.మహాపడిపూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములతో పాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్ర ఏంబీసి చైర్మన్ జెరిపేటి జైపాల్, బీజేపీ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ యాదవ్,బుచ్చిరెడ్డి, యాదగిరి గౌడ్, టీడీపీ నాయకులు వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సునీత ప్రభాకర్ రెడ్డి,బీజేపీ నాయకులు దాస్, వివిఆర్ యువసైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తేజాస్ బెస్ట్ ఎంప్లాయీస్‌కు సత్కారం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తేజాస్ ఇంటీరియర్స్ ఎండీ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో సంస్థలో బెస్ట్ ఎంప్లాయీస్‌ను దసరా ఆయుధ పూజను పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. ప్రముఖ టౌన్ ప్లానింగ్ ఇంజనీర్ టి.రమాదేవి, ఎస్ఎస్ వ్యవస్థాపకులు టి.శశిధర్,మనోహర్‌రాజు, సుబ్బారావు తదితరులు ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఎస్వీరమణ క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వం, నిబద్దత, కృషితో గొప్పగా ఎదిగి వ్యక్తికాదు సంస్థ గా ఏర్పడటం గర్వకారణంగా ఉందన్నారు. నైపుణ్యం కనబరిచిన ఉద్యోగులను గుర్తించి సత్కరించడం మంచి సంప్రదాయమన్నారు. తేజాస్ ఓ బ్రాండ్‌గా ఎదగాలని ఆకాంక్షించారు.

## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా : చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళ వారం మౌలాలి జవహర్ నగర్ లోని సాయిబాబా నివాసానికి వెళ్ళి,మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ..సాయిబాబా తొంబై శాతం వికలాంగుడు అయినప్పటి కీ, కష్టపడి చదివి ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేశారని,ఇది ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు. మార్క్సిజం సిద్ధాంతాన్ని అమలు చేయుటకు జీవితాంతం పోరాటం చేశారని, వామపక్ష భావజాలాన్ని విస్తరింప చేసేందుకు పాటుపడ్డారని తెలిపారు. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువా త సాయిబాబా, వరవరరావు లాంటి వారంద రిపైన కుట్ర కేసులు, రాజద్రోహం కేసులు పెట్టి కొన్ని సంవత్సరాల పాటు జైల్లో బంధించారని ఆరోపించారు. సాయిబాబాను నిర్దోషిగా సుప్రీంకోర్టు ప్రకటించడమంటే, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను నిలబె ట్టేందుకు, పౌరహక్కులను కాపాడేందుకు సాయిబాబా తన జీవితమంతా పోరాడారని కొనియాడారు. ఆయన నమ్మిన సిద్ధాంతం ప్రపంచ వ్యాపితంగా విస్తరిస్తుందని, సాయి బాబా ఆశయాలు కొనసాగించేందుకు వామ పక్ష భావజాలం కలిగినవారందరూ ఒక వేదిక మీదకు రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్‌కుమార్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర,రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యప్రసాద్, శ్రీమాన్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు,రొయ్యల కృష్ణమూర్తి, మల్కాజిగిరి మండల కార్యదర్శి యాదయ్య, నర్సింహా రావు, అజీజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమని, దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన ఎం.శ్రీనివాస్ గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే, బాధితు డికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆయన చేత సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేయించి రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, తన సహాయ నిధి ద్వారా అరవై వేలు మంజూరు చేశారు. మంగళవారం సంబంధిత రూ 60,000 చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన కార్యాలయంలోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..పేదలు సిఎంఆర్ఎఫ్ ద్వారా మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బందిని



నియమించానని తెలిపారు. అర్హులైన పేదలు తన కార్యాలయానికి వచ్చిదరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించా రు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు మండల విజయ్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, సుకేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదు - మాస్టర్ చెఫ్ పోటీలలో స్పష్టీకరించిన నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదని,వంట చేయడం ఒక నైపుణ్యమని, స్త్రీ-పురుష భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ అది అవసరమేనని వక్తలు స్పష్టీకరించారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్-లోని కుకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 'మాస్టర్ చెఫ్' పోటీలను ఆద్యంతం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. గీతం ఆతిథ్య విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, పాకశాస్త్ర కళల గురించి అవగాహన పెంచడానికి, లింగ భేదం లేకుండా అందరూ వంటను ఒక నైపుణ్యంగా అలవరచుకోవడానికి ఉద్దేశించారు. విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సృజనాత్మకత, సమష్టి కృషి, పాకశాస్త్ర నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీ ఒక వేదికగా తోడ్పడింది. గీతం పాకశాస్త్ర నిపుణుల మార్గదర్శనంలో, ఈ పోటీలలో పాల్గొన్న వారు కేవలం వంటకాల రుచిపై మాత్రమే కాకుండా, వారిలోని సృజనాత్మకత, పోషకాహార పరిజ్ఞానాలను కూడా



ప్రదర్శించారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రధాన చెఫ్, ఆతిథ్య విభాగం సిబ్బంది తదితరులు ఉల్లాసభరితమైన, ఆకర్షణీయమైన వాతావరణాన్ని పెంపొందించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు.

## అంకురా హాస్పిటల్ రీనల్ ట్యూబులర్ అసిడోసిస్‌తో బాధపడుతున్న ఆరు నెలల పాపకు ప్రాణం పోసింది




హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్త్రీలు మరియు శిశు ఆరోగ్యంలో ప్రత్యేక సేవలందించే ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అంకురా ఫర్ ఉమెన్ %ఊ% చిల్డ్రన్, మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న ఆరు నెలల పాపకు ప్రాణం పోయడం ద్వారా ఒక అద్భుతమైన ఘనతను సాధించింది. గొట్టపు అసిడోసిస్. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్‌లో నైపుణ్యం కలిగిన వైద్యులు రోగికి పెరిటోనియల్ డయాలసిస్ చేయించారు, తద్వారా రోగి యొక్క జీవితాన్ని నింపారు మరియు పిల్లల తల్లిదండ్రులలో ఆశను నింపారు.రోగిని అంకురా హాస్పిటల్‌కు తీసుకువచ్చినప్పుడు, పిల్లవాడు బహుళ అనారోగ్యాల కారణంగా తీవ్రమైన స్థితిలో ఉన్నాడు: వేగంగా శ్వాస తీసుకోవడం, తీవ్రమైన నిర్జలీకరణం, మూడు నుండి నాలుగు నెలల వరకు బరువు పెరగకపోవడం, పొటాషియం స్థాయిలు తక్కువగా ఉండటం మరియు శరీరంలో ఆమ్లం పెరగడం. అత్యవసర భావాన్ని గుర్తించిన అత్తాపూర్ అంకురా ఆసుపత్రికి చెందిన పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ ఖలీల్ ఖాన్ వెంటనే చిన్నారిని ఐసీయూలో చేర్చి వెంటిలేటర్‌పై ఉంచారు. క్లినికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా, శిశువు మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అంకుష్ కొమ్మవార్ మాట్లాడుతూ, "క్లినికల్ పరీక్ష ఫలితాల ఆధారంగా, రోగి మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారించాము. శిశువుకు మూత్రం మరియు మూత్రపిండాలు రావడంలో ఇబ్బంది ఉంది. రోగికి పెరిటోనియల్ డయాలసిస్ అనేది సాధారణంగా పని చేయడం లేదు, కాబట్టి ఈ ప్రక్రియ గురించి పిల్లల తల్లిదండ్రులతో చర్చించి, వారి ఆమోదం పొందిన తర్వాత, డాక్టర్ రవిదీప్ పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ మార్గదర్శకత్వంలో వైద్య బృందం అత్యంత సున్నితమైన మరియు కష్టతరమైన ప్రక్రియను నిర్వహించింది. అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యుల మార్గదర్శకత్వంలో మరియు తల్లిదండ్రుల సహాయక ప్రమేయంతో అత్యాధునిక సదుపాయంలో అందించిన సమగ్ర సంరక్షణ ఫలితంగా శిశువు యొక్క జీవితాన్ని కాపాడుతుంది, బిడ్డ క్రమంగా మెరుగుపడింది, బరువు పెరిగింది. మరింత ఇంటరాక్టివ్, మరియు వయస్సు తగిన మైలురాళ్లను చేరుకుంది. చిన్నారిని విజయవంతంగా డిశ్చార్జి చేశారు.హైదరాబాద్‌లోని అంకురా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం ప్రకారం, "అంకురా హాస్పిటల్‌లో, ప్రాణాలను కాపాడటం మరియు మా రోగుల శ్రేయస్సును నిర్ధారించడం మా లక్ష్యం. రాష్ట్రాన్ని ఉపయోగించడంలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన వైద్యుల బృందం మా వద్ద ఉంది. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్‌లో అందించిన అపూర్వమైన సంరక్షణ మరియు నైపుణ్యానికి ఈ కేసు నిదర్శనంగా ఉంది. ముసలి రోగి అంకురా హాస్పిటల్‌లో ఖచ్చితమైన ప్రణాళిక, నైపుణ్యంతో కూడిన జోక్యం మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, ఈ సందర్భంలో ఎటువంటి సమస్యలు లేకుండా డయాలసిస్ విజయవంతంగా నిర్వహించబడింది.

## పినాకిని కలాం పురస్కారాలు ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాసన మండలి చైర్మన్ సిరికొండ మధుసూధనాచారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.పురస్కార గ్రహీతలను అభినందించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మురళీమోహన్ రాజు ఆధ్వ ర్యం లో త్యాగరాయగానసభ లో డాక్టర్ఏ.పి.జె.అబ్దుల్ కలాంజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కవిసమ్మేళనం, సా%శీ%స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అవార్డు గ్రహీతలు డాక్టర్ నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, గజవెల్లి సత్యనారాయణ, డాక్టర్ ఎన్.విజయశ్రీ, బత్తిన నరసింహులు గౌడ్, వేమూరి అనంత రామకృష్ణ శర్మ, వేమూరి మంజుల, దొరికిన కుమార స్వామి, మాధురి లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వి.వి.మహేశ్వరరావు, ఎస్.రామచంద్ర రావు, బి.అరుణ జ్యోతి, మురళీమోహన్ రాజు, డాక్టర్ రాధా కుసుమ, వై.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంచల్ గూడలో సందర్శించిన మలక్‌పేట్ ఎమ్మెల్యే బల్లాల హైదరాబాద్ జిల్లా కలెక్టర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :చంచల్ గూడ ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల తనిఖీలతోపాటు చంచల్ గూడ ఆవరణంలో నూతన ప్రాథమిక ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం మంగళవారం మలక్పేట్ ఎమ్మెల్యే బల్లాల తో పాటు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసి నూతన భవన ఏర్పాటు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,ఈఈ, డిఈ, ప్రిన్సిపాల్, టీచర్స్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్లో గల సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఇంటర్నేషనల్ వైట్ కేన్ సేఫ్టీ డే - 2024 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో కలిసి పాల్గొన్న టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

## పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం లోని పార్కులు , గ్రేవ్ యార్డులు, కమ్యూనిటీ హాల్స్ పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను అభివృద్ధి పనులపై కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కోరారు. దీనికి అపూర్వ చౌహన్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే మాధవరం తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఇ చెన్నారెడ్డి, డిఈ గోవర్ధన్ , పాల్గున్నారు.

## సమస్యలు తెలపండి.. పరిష్కరిస్తాం : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యలు తెలపండి.. పరిష్కరిస్తామని, ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకే పాదయాత్ర చేస్తున్నట్టు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ సాయి నగర్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్, స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర చేశారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను, అలాగే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని చేయాలనీ డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ ప్రవీణ్, నాయకులు సంభాశివా రెడ్డి, జలగం చంద్రయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవతా విగ్రహాల ధ్వంసాన్ని ఖండిస్తూ... మౌలాలిలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**-ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గత కొద్ది కాలంగా జంట నగరాలలో హిందూ దేవాలయాలలోని విగ్రహాలపై ముష్కరులు చేస్తున్న దాడులను ఖండిస్తూ మంగళవారం మౌలాలి లో డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ నేతృత్వంలో బిజెపి మౌలాలి డివిజన్ అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని, ఓల్డ్ సఫిల్ గుడా చౌరస్తా నుండి సంతోషిమాత చౌరస్తా వరకు బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్, మల్కాజిగిరి బిజెపి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... హిందూ దేవాలయాలలో విగ్రహాలకు రక్షణ కల్పించడంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని విమర్శించారు. ఇటీవల సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు మాట్లాడు తూ..అమ్మవారి విగ్రహాల మీద దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో డివిజన్ లోని హిందువులు అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మల్కాజిగిరి అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ పి. కిరణ్ మాట్లాడుతూ..పదే పదే ఇలాంటి ఘటనలు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం వారి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శులు శివగౌడ్, వెంకటేష్ నేత, ఓబీసీ నాయకులు మహేష్, మహిళా అధ్యక్షురాలు రాధాబాయి, అరుణ, సీనియర్ నాయకులు మురళి, కిరణ్ యాదవ్, భరత్ భూషణ్ యాదవ్, జగదీష్ యాదవ్, జహంగీర్,రమణ, రాము, ప్రసాద్ చౌదరి,సాయిబాబా, శాంతారావు,మహేష్, పవన్ గౌడ్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలు : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతిష్ఠాత్మక పథకాన్ని పక్కాగా అమలు చేయడం కోసం ఇందిరమ్మ కమిటీలను నియమించనుందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన
కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గృహనిర్మాణ పథకం కింద, ప్లాట్లు కలిగి ఉన్న అర్హులైన పేద లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేయబడుతుందని, అదే విధంగా భూమి లేని పేదలకు ఇళ్ల స్థలం మరియు రూ. 5 లక్షల సహాయం మంజూరు చేయబడుతుందని తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కమిటీల నియామకానికి వారంతంలోపు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ



కమిటీలకు మున్సిపల్ కార్పొరేషన్ లో ఆయా డివిజన్ కార్పొరేటర్ చైర్మన్‌గా, వార్డు అధికారి కన్వీనర్‌గా ఉంటారన్నారు. ఈ రెండు కమిటీల్లో స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు మహిళలు, కార్పొరేషన్ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే ముగ్గురిని సభ్యులుగా నియమించనున్నారని తెలిపారు. ఈ ముగ్గురిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున నియమించాలని సూచించారు. ఈ కమిటీ ఇందిరమ్మ ఇళ్ళ లబ్దీదారులని ఎంపిక చేస్తుందని, ఎవరైనా అనర్హులు ఎంపికై బిల్లులు తీసుకుంటే వారిపై ఫిర్యాదు చేసి, నిధులు రాబట్టే అధికారం వీరికి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, వెంకట రామయ్య, శ్రీరాములు, రవికిరణ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, ఎం.సుజాత, కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్, ఎస్ ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై ఆటో డ్రైవర్.. అత్యాచారం....

**గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు..**

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన గచ్చిబౌలి పోలిస్ స్టేషన్లో పరిధిలో చోటు చేసుకుంది. తనపై జరిగిన అఘాయిత్యంపై పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. సోమవారం అర్ధరాత్రి రామచంద్రపురం వద్ద ఆటో ఎక్కినట్లు ఆమె తెలిపింది. అర్ధరాత్రి 2 : 30 గంటల సమయంలో మసీదుబండ ప్రాంతానికి చేరుకున్నాక తనపై అత్యాచారం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. యువతి అమీర్‌పేటలోని ఓ నిర్మాణ సంస్థ కార్యాలయంలో పనిచేస్తుంది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. సోమవారం రాత్రి ఆత్యచారం చేశారని ఫిర్యాదు చేసిన యువతిని వైద్య పరీక్షలు నిమిత్తం కొండాపుర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలకు యువతి సహకరించడం లేదు. దీంతో పోలీసులు యువతికి వైద్యుల చేత కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నారు. అదేవిధంగా యువతి పొంతన లేని సమాధానాలు ఇస్తుండటంతో పోలీసులు అయోమయంలో పడ్డారు. దీంతో సాంకేతిక ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు. యువతిని ఆటో డ్రైవర్ ఎక్కడ ఎక్కించుకున్నాడు, ఎటువైపు తీసుకెళ్లాడో తెలుసుకునేందుకు సీసీటీవీ పుటేజ్లను పరిశీలిస్తున్నారు.

## శక్తిగా అవతరించి సజ్జనులకు తోడ్పతుంది జగన్మాత : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట మేజర్ న్యూస్ :సమాజంలో ఎప్పుడూ మంచిచెడూ కలిసే ఉంటాయని, వాటి మధ్య జరిగే సంఘర్షణలో మంచి గెలవటానికి ప్రతీక విజయదశమి అని, అలా మంచి గెలవటానికి ఎప్పుడు ఏ శక్తి కావాలో ఆ శక్తిగా అవతరించి సజ్జనులకు తోడ్పతుంది జగన్మాత అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద ను శాలువాతో సత్కరించి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, ప్రజలందరికీ జీవితాల్లో కూడా చీకటి రోజులు తొలగి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఆల్వాల్, అంబెడ్కర్ నగర్‌లో అబ్దుల్ కాలామ్ 93వ జయంతి వేడుకలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అను శాస్త్ర, క్షిపణి పితా మహుడు, మాజీ భారత రాష్ట్రపతి స్వర్గీయ ఎ. పి. జే. అబ్దుల్ కలామ్ 93 వ జయంతి ని ఆల్వాల్ లోని అంబెద్కర్ నగర్ పాత ఆల్వాల్ లో అణగారిన ప్రజాహక్కుల పోరాటం సమితి, గద్దర్ అభిమాన సంఘాల అధ్యక్షులు, దా. అంబెద్కర్ ఫౌండేషయిన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. ఎల్. యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లార్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రఘ్నుడు మార్గ నిర్దేశకుడు, ప్రపంచానికి ఆదర్శ ప్రాయుడు, యువత భవిత కోసం పరి తపించిన మహా తపస్వి , క్షిపణి పితామహుడు, అయినా దా. ఎ. పి.జే. అబ్దుల్ కలామ్ తుది శ్వాస విడిచేంత వరకు భారత మాత సేవలో తరించిన మహనీయుడు అని కొనియాడారు.

# కిడ్నాప్ కేసును ఛేదించిన ఫలక్‌నుమా పోలీసులు...

## ఆరుగురు నిందుతులను అరెస్టు చేసిన పోలీసులు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వాషింగ్ మిషిన్-రిఫ్రిజిరేటర్ తీసుకుని డబ్బులు చెల్లించకపోవడంతో,కసి పెంచుకుని,ఏకంగా అతన్ని కిడ్నాప్‌చేసిన కేసును ఫలక్‌నుమా పోలీసులు సకాలంలో ఛేధించి, కిడ్నాప్‌కు పాల్పడిన ఆరుగురిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం ఫలక్‌నుమా డివిజన్ ఏ.సి.పి. ఎం.ఏ. జావీద్ ప్రత్యేకంగా ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ కె. ఆదిరెడ్డితోకల్సి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ కిడ్నాప్‌కు సంబంధించిన కేసు వివరాలను వెల్లడించారు. ఫలక్‌నుమా బీబీకా ఛెస్మా ప్రాంతానికి చెందిన హోమ్ మేకర్ ఆఫ్రీన్ బేగం (26),తన భర్త మహ్మద్ అలీ కనిపించడంలేదంటూ ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన తమ పోలీసులు కిడ్నాప్‌కు గురిఅయిన వ్యక్తికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు తగిన దృష్టిని కేంద్రీకరించారు. ఈమేరకు తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు కిడ్నాప్‌కు పాల్పడిన ఏ-1 మహ్మద్ హమీద్(24),ఏ-2 మహ్మద్ సిరాజ్ ఖాన్ (42),ఏ-3 అంజద్‌ఖాన్(38),ఏ-4 సయ్యద్ ఖాజా షర్ఫోద్దీన్ (24),ఏ-5 మహ్మద్ రహీం పాష (37),ఏ-6 మహ్మద్ షేక్



ఆసిఫ్(25)లుకల్సి గుల్బార్గానుంచి క్వాలిస్ వాహనాన్ని తీసుకువచ్చి, కిడ్నాప్‌కు పాల్పడినట్లు, ఫలక్‌నుమా పోలీసులు కిడ్నాప్ కేసును ఓ ఛాలెంజ్‌గా తీసుకుని, నిందితుల ఆచూకి కోసం గుల్బార్గా పోలీసులకు తగిన సమాచారం అందించగా, సుల్తాన్‌పూర్ పోలీసులు బాధితుడిని రక్షించారు. దీంతో కిడ్నాప్ కేసును ఫలక్‌నుమా పోలీసులు ఛేధించి, కిడ్నాప్‌కు పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. ఎం.ఏ. జావీద్ తెలిపారు. వాస్తవానికి జుబేర్ అనే వ్యక్తి ఏ-1నుంచి గత రెండు నెలల క్రితం రూ.30వేల రూపాయల విలువగల రిఫ్రిజిరేటర్ అండ్ వాషింగ్ మిషన్‌ను తీసుకుని,డబ్బులు చెల్లించలేదు. దీంతో ఏ-1 జుబేర్‌మీద కక్ష పెంచుకుని,ఏ-2,ఏ-6తోకల్సి తగిన పథకాన్ని రచించాడు. జుబేర్ స్నేహితుడైన మహ్మద్ అలీని కిడ్నాప్ చేస్తే, జుబేర్ ఆచూకి తెలుసుకోవచ్చని అనుకుని,ఈ కిడ్నాప్‌కు తెరలేపగా, కిడ్నాపర్ల పథకానికి ఫలక్‌నుమా పోలీసులు అడ్డుకట్టవేసి,సకాలంలో కిడ్నాప్ కేసును ఛేధించి,కిడ్నాప్‌కు గురిఅయిన వ్యక్తిని రక్షించి, కిడ్నాప్‌కు పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును ఏ.సి.పి. పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ బి. మహేష్ పోలీసు సిబ్బందికల్సి ఈ కేసును ఛేధించారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ డి.సి.పి. ప్రత్యేకంగా కిడ్నాప్ కేసును ఛేధించిన పోలీసు అధికారులను,పోలీసు సిబ్బందిని అభినందించారు.

# 2024లో భారతదేశ అతిపెద్ద డిజైన్ ఎగ్జిబిషన్

**- బీఆర్డీఎస్ డిజైన్ ఎగ్జిబిషన్ 2024, హైదరాబాద్**

**- కళాఖండాలు, 3D నమూనాలు, కాన్వాస్‌ల ప్రదర్శన**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బీఆర్డీఎస్ డిజైన్ ఎగ్జిబిషన్ 2024 అనేది భారతదేశంలోనే అతిపెద్ద డిజైన్ ఎగ్జిబిషన్. ఇది భన్వర్ రాథోడ్ డిజైన్ స్టూడియో (BRDS) ద్వారా హైదరాబాద్‌లో 13 అక్టోబర్ 2024న ది ప్లాటినం బిజినెస్ హెూటల్‌లో నిర్వహిం చబడింది.ఏటా ఈ ప్రదర్శన భారతదేశంలోని 12 నగరాల్లో నిర్వహించబడుతుంది - హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతా, జైపుర్, లఖ్నవూ, భోపాల్, నాసిక్, నాగ్‌పుర్.

ఈ ఎగ్జిబిషన్ ఆశయం:l డిజైన్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్: ఫ్యాషన్ - టెక్స్‌టైల్ డిజైన్, ఇంటీరియర్ - ఆర్కిటెక్చర్ డిజైన్, ప్రోడక్ట్ డిజైన్, ఆటోమొబైల్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, యానిమేషన్ డిజైన్, ఫోటోగ్రఫీ, ఫైన్ ఆర్ట్స్, మరెన్నో డిజైన్, ఆర్కిటెక్చర్ రంగాలలో అందుబాటులో ఉన్న బహుళ విభాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం.

l స్కిల్ డెవలప్‌మెంట్: విద్యార్థుల డిజైన్ కెరీర్‌లో విజయం సాధించడానికి ఇది చాలా ముఖ్యమైన సాధనం కాబట్టి వారి సృజనాత్మక నైపుణ్యాలను, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని ప్రారంభ దశ నుండి అభివృద్ధి చేయడం

l సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించడానికి వేదిక: విద్యార్థులు వారి సృజనాత్మకతను కళాఖండాలు, 3డి మోడల్స్, దుస్తులు, కాన్వాస్ పెయింటింగ్‌ల రూపంలో 5000o మంది వ్యక్తుల సమక్షంలో ప్రదర్శించడానికి వేదికను అందించడం.ఎన్ఐడి, నిఫ్ట్, ఎన్ఏటీఏ, యూసీఈఈడీలలో విజయం సాధించేందుకు చిట్కాలపై బీఆర్డీఎస్ వ్యవస్థాపకుడు %ం% అధ్యక్షుడు డాక్టర్ భన్వర్ రాథోడ్ ద్వారా గ్రాండ్ కెరీర్ సెమినార్ నిర్వహణ, దేశవ్యాప్తంగా 25o డిజైన్ కళా శాలలు %ం% విశ్వవిద్యాలయాల భాగస్వామ్యం ఈ కార్యక్రమం ముఖ్యాంశాలుగా ఉన్నాయి.భన్వర్ రాథోడ్ డిజైన్ స్టూడియో (%దీ=ణూ%) భారతదేశంలో 84o కేంద్రాలను కలిగి ఉన్న ఒక ప్రీమియర్ డిజైన్, ఆర్కిటెక్చర్ ఎంట్రన్స్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్. ఇది గత 19 సంవత్సరాలుగా భారతదేశం, విదేశాలలో ప్రముఖ డిజైన్, ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ కాలేజీలలో అడ్మిషన్లు తీసుకోవడానికి 8000 మంది విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసింది.



'ఆరాధన' సత్కారం ఃఆరాధన లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో ద్వారక మయసభల ఘట్టంనుత్యాగరాయగానసభలో ప్రదర్శించారు. ఎం.సాళ్వాచారి దర్శకత్వంలో పద్యనాటక ప్రదర్శనలు జరిగాయి. లంక లక్ష్మీనారాయణ, ఎంకేరాము, ఉమర్‌ఖాన్‌లు అతిథులుగా హాజరయ్యారు. సాళ్వాచారి, టి.బాబురాజు, నరేశ్,వేణుగోపాల్‌లను సత్కరించారు. -ముషీరాబాద్, మేజర్‌న్యూస్

## వినతిపత్రం



గాంధీనగర్ డివిజన్‌లో వాటర్ వర్క్స్ సమస్యలు, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ కోరారు. ఈమేరకు జలమండలి ఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమీక్ష సమావేశంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్ పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

**ఉద్యమ కారుల ఫోరమ్ మల్కాజ్‌గిరి అధ్యక్షులుగా పుట్నాల కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక**

**నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు దా. చీమ శ్రీనివాస్.**



ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఎన్నికల్లో మల్కాజ్గిరి అధ్యక్షులుగా ఆల్వాల్ కు చెందిన పుట్నాలకృష్ణ శనివారం నామినేషన్ సమర్పించిగా శుక్రవారం పుట్నాలా కృష్ణ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు దా. చీమ శ్రీనివాస్ ఆ మేరకు కృష్ణకు నియామాక పత్రాన్ని అందించారు. యూ. టి . ఎఫ్. మల్కాజ్గిరి అధ్యక్షులుగా పుట్నాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను ఆల్వాల్ సర్కిల్, మచ్చబోల్లారం రుక్మిని ఎంక్లేవ్ లో గల తెలంగాణా తల్లి విగ్రహం వద్ద ప్రధాన కార్యదర్శి పాటోళ్ళ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమ కారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యమ కారులు ఉదయ్, శోభన్ బాబు, వెంకటేష్ యాదవ్, ముత్యాలు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ముగ్గురు నిందితులుకల్సి ఓ వ్యక్తిని అతి దారుణంగా హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులను మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టుచేసి, రిమాండ్‌కు పంపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. కె. వెంకట్‌రెడ్డి,ప్రత్యేకంగా మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్‌తోకల్సి విలేకరుల సమావేశంలో ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఠాకూర్ బజరంగ్ సింగ్ (34),ఆర్.తుల్జారామ్ సింగ్ (36),ఆర్. సత్యనారాయణసింగ్ (32)లుకల్సి ఈనెల 14వ తేదిన ధూల్‌పేట్ లాలా తాలీంలోని లంబీ గల్లీ ప్రాంతంలో దుర్గేష్ అనే వ్యక్తిని హతమార్చారు. మంగళవారం హత్యకు పాల్పడిన నిందితులు అనుమాన స్పదంగా తిరుగుతుండగా, తమ పోలీసులు వారిని అదుపులోకి ప్రశ్నించగా,హత్యకు పాల్పడింది తామేనని,అందుకు ప్రధాన కారణం ఆస్తి తగాదాలేనని పోలీసులముందు వాంగ్మూలనం ఇచ్చారని,ఈ ముగ్గురిని అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. కె. వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కేసును సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో,ఏ.సి.పి. కె. వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. మహేందర్,ఎస్.ఐ. కె.రాజు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**ఓవర్ సబ్‌స్క్రిప్షన్ మధ్య 5,000 మిలియన్ క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్‌ని విజయవంతంగా మూసివేస్తున్నట్లు ప్రకటించిన హై టెక్ పైప్స్**

Hi-TECH
PIPES LTD.
Pipes for Life

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భారత దేశపు స్టీల్ ట్యూబ్ మరియు టైర్ ల త్యదిక ఉత్పత్తి దారు అయినా హై టెక్ పైప్స్ లిమిటెడ్ సంస్థ ఓవర్‌సబ్‌స్క్రిప్షన్ మధ్య 5,000 మిలియన్ క్వాలిఫైడ్ ఇన్ట్సిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ని విజయవంతంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది.మ్యూచువల్ ఫండ్స్ మరియు ప్రసిద్ధ విదేశీ సంస్థలతో సహా విభిన్నమైన అగ్రశ్రేణి సంస్థాగత పెట్టుబడిదారుల సమూహాన్ని ఆకర్షించింది, పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యం తో ఎలక్ట్రిక్ రెసిస్టెన్స్ వెల్డింగ్ స్టీల్ కు పెరుగుతున్న డిమాండ్‌పై పెట్టుబడి పెట్టడానికి హై-టెక్ పైప్స్ సామర్థ్యాలపై మార్కెట్ యొక్క నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫండ్, బంధన్ మ్యూచువల్ ఫండ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా మ్యూచువల్ ఫండ్, జే.ఎం ఫైనాన్షియల్ మ్యూచువల్ ఫండ్, ఎల్.ఐ.సి మ్యూచువల్ ఫండ్, వైట్ఓక్ మ్యూచువల్ ఫండ్ మరియు ఎస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్ సహా ప్రముఖ దేశీయ సంస్థలు క్యూ.ఐ.పి లో పాల్గొన్నాయి. చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ అజయ్ కుమార్ బన్సల్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "ఈ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ని విజయవంతంగా మూసివేసినట్లు ప్రకటించినందుకు తాము సంతోషిస్తున్నామనీ, ఇది తమ వృద్ధి వ్యూహంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఈ మూలధన ఇన్ఫ్యూషన్ మా సామర్థ్య విస్తరణ లక్ష్యాలను సాధించడంలో మరియు మా మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేయడంలో మాకు సహాయపడుతుందన్నారు."బలమైన ఆర్థిక సౌలభ్యం మరియు స్పష్టమైన వృద్ధి పథంతో, అభివృద్ధి చెందుతున్న అవకాశాలను ఉపయోగించుకోవడానికి మరియు వాటాదారుల విలువను ఆప్టిమైజ్ చేయడానికి తాము మంచి స్థానంలో ఉన్నాము" అని బన్సల్ అన్నారు.